ఈవీంల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్

స్ట్రాంగ్‌రూం వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 23: ఈవీంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద ఉన్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హర్షవర్ధన్ సూచించారు. గురువా రం పాలమూరు యూనివర్సిటీలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల వద్ద పోలీసు భద్రత, సీసీ కెమెరాల పనితీరు, పోలీసు సిబ్బంది విధుల నిర్వహణను ఎస్పీ ఆకస్మికంగా తని ఖీ చేశారు. భద్రత కట్టుదిట్టంగా ఉండాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రాష్ట్ర కేంద్ర పోలీసు బలగాల మూడంచెల పహారా ఉండాలని, జూ న్ 4వరకు 24 గంటల పాటు సీసీకెమెరాల నిఘాతో పాటు భద్రత ఉండాలన్నారు. ఎస్పీ వెంట ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

నారసింహుడికి ప్రత్యేక పూజలు

మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి సన్మానిస్తున్న ఆలయ సభ్యులు

మాగనూరు, మే 23: మండల కేంద్రంతో పాటు ఓబ్లపూర్‌లో కొనసాగుతున్న లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని, గండజ్యోతులు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆయనను శాలువాలతో సన్మానించారు.

రాష్ట్రస్థాయిలో రాణించాలి

ఎంపికైన జిల్లా జట్టుతో ముఖ్యఅతిథులు

నారాయణపేట టౌన్, మే 23: క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలని ఉమ్మడి జల్లా వాలీబాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చె న్నవీరయ్య, స్కూల్‌గేమ్స్ సెక్రటరీ నర్సింహులు అన్నారు. గురువారం మినీస్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేష న్ ఆధ్వర్యంలో అండర్ 8,10,12,14, 16,18 యూత్ అండ్‌ఉమెన్ జిల్లాజట్ల ఎంపికలు నిర్వహించా రు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ ఎంపికైన క్రీ డాకారులు జూన్ 6, 7 తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపా రు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, కో చ్‌లు జగదీశ్, శ్రీలత, పీఈటీలు వెంకటేశ్, తులసీ, పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Raziya Begum W/o Kaseem Ali, age 33 Years, Occ: Business, R/o H.No. 8-2-676/1/B/38/3, Sri ram nagar, Khairathabad Hyderabad-500034., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Plot bearing No. 66, constructed in residential plot admeasuring 150.00 Sq. Yrds., situated at Maddur Shivar, Maddur village and mandal, Narayanept Dist., which is bounded as under : **East:** 18 Feet wide road, **West:** Plot No. 57, **North:** Plot No.65, **South:** Plot No.67.

MALLIKARJUN B.A. LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నేడు పాలీసెట్

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పాలమూరు, మే 23: మహబూబ్‌నగర్ ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి శుక్రవారం నిర్వహించే పాలిసెట్ పరీక్ష కేంద్రాలను, అక్కడి ఏర్పాట్లను స్పెషల్ అబ్జర్వర్ శ్రీనివాసరావు గురువారం పర్యవేక్షించారు. పరీక్ష సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కోర్డినేటర్ నాగరాజుకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 3,332 మంది విద్యార్థులు రాయనున్నారన్నారు.

పంటల బీమాపై అవగాహన సమావేశం

- పంటల వివరాలు నమోదు చేయాలి
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి
- అధికారులు బాధ్యతగా పనిచేయాలి
- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే23: ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజనపై మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గురువారం జిల్లా స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ రవినాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు వలన పంట నష్టం జరిగితే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రైతులకు రిస్క్ కవరేజీ కల్పిస్తుందన్నారు. వానకాలం సీజన్ నుంచి తెలంగాణ ప్రభుత్వం అమలుచేయాలని నిర్ణయించిందని, 2015-16 యాసంగిలో ప్రారంభమైన ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో 2019-20 యాసంగి వరకు కొనసాగి, కొన్ని కారణాల వలన 2020-21లో నిలిపివేశారని అన్నారు. వానకాలం 2024 నుంచి తెలంగాణ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని తెలిపారు. మరింత సమర్థవంతంగా అమలుకు మార్గదర్శకాలు రూపొందిస్తుందన్నారు. గ్రామాల వారీగా పంటల వివరాలకు వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు. పంటలకు నష్టం జరిగినప్పుడు ఫసల్ బీమా యోజన రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతులు బీమా చెల్లించే అవసరం లేదని, ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయని తెలిపారు. అధికారులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల ఆర్థిక అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సూచనలు చేయాలని అన్నారు. జిల్లా రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి, మాస్టర్ ట్రైనర్ కృపాకర్‌రెడ్డి ఈ పథకంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి పంట వేసిన ప్రతి రైతుకు కవరేజీ ఉండే విధంగా, నోటిపై చేసిన పంటలు, ఏరియాకు వర్తింపచేయడం, రైతు ప్రీమియం ప్రభుత్వం చెల్లించడం టెక్నాలజీ ఆధారంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన పరిశీలకులు జె.డి.శైలజ మాట్లాడుతూ ఈ పథకంపై అవగాహన కార్యక్రమాలు రాష్ట్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు, శాస్త్రవేత్తల నుంచి సూచనలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయం ఏ.డి.శ్రీదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, ఉమ్మడి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, రైతులు, కేవీకే శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

వీసీలో పాల్గొన్న డీఎస్పీలు లింగయ్య, మహేష్

నారాయణపేట, మే 23: నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభంకానుండడంతో పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని డీఎస్పీ లింగయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని, కేంద్రాలకు 100మీటర్ల దూరం వరకు ప్రజలు ఎవరూ గుమిగూడరాదన్నారు. పరీక్ష సమయంలో పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. అదేవిధంగా హైదరాబాద్ నుంచి అడిషనల్ డీజీపీ(ట్రైనింగ్) అభిలా ష్ బిస్ట్ నూతన పోలీస్ చట్టాలు, కొత్త క్రిమినల్ చట్టాలపై వీసీశిక్షణ కార్యక్రమంలో డీఎస్పీలు లింగయ్య, మహేశ్ పాల్గొన్నారు.

పేటలోపది కేంద్రాలు

నారాయణపేటరూరల్, మే 23: ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో నారాయణపేట జిల్లాలో పది కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పరీక్షల కన్వీనర్ సుదర్శన్‌రావు తెలిపారు. జూన్ 1 వ రకు పరీక్షలు నిర్వహిస్తామని, ప్రతిరోజు ఉద యం 9గంటల నుంచి 12వరకు ప్రథమ సంవత్స రం పరీక్షలు, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30నిమిషాల వరకు రెండో ఏడాది పరీక్షలు నిర్వహించనున్నామని, 10మంది సీఎస్‌లు,10 మంది డీవోలతో పాటు 20మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున నియమించామన్నారు. అలాగే ఒక కస్టోడియన్‌ను, ఒక ఫ్లయింగ్, ఒక సిట్టింగ్ స్క్వాడ్ ను నియమించామన్నారు. నేడు 2,475 మంది జనరల్, 153 ఒకేషనల్ ప్రథమ సంవత్సరం, 1,604 మంది జనరల్, 96మంది ద్వితీయ పరీక్షకు హాజరుకానున్నారన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో 21కేంద్రాలు: పాలమూరు, మే23: నేటి నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల పర్యవేక్షణ బోర్డు నిబంధనల మేరకు పకడ్బందీగా ఉండాలని జిల్లా మాధ్యమిక అధికారి డా.శ్రీధర్‌సుమన్ ఆదేశించారు. గురువారం ఇంటర్మీడియట్ కా ర్యాలయంలో స్క్వాడ్, కస్టోడియన్ల బృందాలకు ప రీక్షల నిర్వహణపై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి ల్లాలో 21 పరీక్ష కేంద్రాల్లో మొదటి సంవత్సరం 6,585మంది విద్యార్థులు, రెండో సంవత్సరం 3,719మంది విద్యార్థులు మొత్తం 10,304 మం ది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం 2:30గంటల నుంచి 5:30 వరకు ద్వితీయ సంవత్సరం పరీ క్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, లైటింగ్ తదితర సౌకర్యాలు ఏర్పర్చడాన్ని పరిశీలించాలని చెప్పారు. సకాలంలో కేంద్రాలకు చేరుకోవడానికి ఆర్టీసీ బస్సులను ఉదయం 7గంటల నుంచి అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవీందర్, స్క్వాడ్ బృందాలు, కార్యాలయ సిబ్బంది, సందీప్, సాధిక్, అలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బుద్ధ పూర్ణిమ

పాలమూరులో బుద్ధుడు విగ్రహానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 23: బోధిసత్త్యుడు బుద్ధత్వాన్ని ఆకాంక్షించే జ్ఞానోదయాన్ని సాధించినవాడు బుద్ధుడయ్యాడని అధ్యక్షుడు ఆది లక్ష్మయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి సమీపంలో గల మహామాయ గౌతమ బుద్ధవిహార్ విగ్రహం వద్ద, బుద్ధ జయంతి సందర్భంగా గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ బాలపీర్ మాట్లాడుతూ మే 23న గౌతమ బుద్ధుడు విశాఖ నక్షత్రం మెరిసి మురిసిన వేళ ఒక వసంత రాత్రి బుద్ధుడి తల్లి మాయదేవి, శుద్దోధనుడుకు జన్మించాడని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్ఐ అధ్యక్షుడు నాగయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి పరమేశ్వర్, పాతూర్ రమేశ్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు మంగనూరు వెంకటేశ్, ఆది రుతమ్మ, గంధం శ్రీదేవి, రాజమ్మ , లావణ్య, ఎం. సాల్‌మాన్, మాణిక్యరాజు, వెంకటస్వామి, రాములు, విజయ కుమార్, రామస్వామి, ఉదయ్ కిరణ్, ఇతరసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో

జడ్చర్లటౌన్, మే23: జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం గౌతమ బుద్ధుడికి విగ్రహానికి నివాళులర్పించారు. బుద్ధుడి జయంతి సందర్భంగా స్థానిక తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో బీఆర్ఎస్ కౌన్సిలర్ సతీష్ ఆధ్వర్యంలో, విద్యార్థులు బుద్ధుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిశోధక విద్యార్థి రాహుల్, సంస్కారభారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ పాల్గొన్నారు.

NOTICE

IN THE HIGH COURT FOR STATE OF TELANGANA AT HYDERABAD

W.P.No.33289 OF 2023

Between:-

Smt. Suguna Bai, wife of Sathyanarayan Singh, (Died) As per LRs Ratan Singh son of Sathyanarayan Singh, And others .....Petitioners.

AND

State of Telangana, Rep. by its Principal Secretary (Revenue Department) Secretariat Buildings, Saifabad, Hyderabad, And Others. .....Respondents.

To,

R-8. K.Narsi Reddy, son of Chinnajah, Aged about 55 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-9. K.Mohan Reddy, son of Chinna Kishta Reddy, Aged about 60 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mahabubnagar District Mandal,
R-11. K.Laxmamma, wife of Mohan Reddy, Aged about 55 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-14. Laxmaiah, son of Balappa, Aged about 55 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-15. Bal Narsappa, son of WaddeBalappa, Aged about 45 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal Mahabubnagar District
R-16. Narsimulu, son of Laxmaiah, Aged about 55 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-22. Balappa son of Thimmanna, Aged about 45 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-23. Narayana son of Thimmanna, Aged about 43 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-25. Sayamma wife of Thimmanna, Aged about 60 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-27. Kondanna son of Thimmanna, Aged about 41 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-28. Khatal sab son of Hussain sab, Aged about 42 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-31. Khathal Hussain son of Hasan Ahmed, Aged about 52 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-33. Nagamma wife of Narsaiah, Aged about 38 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-38. Chennappa son of Balappa, Aged about 60 years, Occu: Agriculture, Resident of Eligandia Village, Marikal Mandal, Mahabubnagar District
R-40. Narsappa son of Ramanna, Aged about 47 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubriagar District
R-41. Ramulu son of Linganna, Aged about 54 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-44. K. Mallesh son of Balappa, Aged about 62 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-45. Narsappa son of Narsappa, Aged about 59 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-50. Balamma wife of Chinnalinganna, Aged about 58 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-57. Balappa son of Kishtappa, Aged about 67 years, Occu: Agriculture, Resident of Eligandla Village, Marikal Mandal, Mahabubnagar District
R-58. Ramulu son of Sayanna, Aged about 47 years, Occu: Agriculture, Resident of Eligandia Village, Marikal Mandal, Mahabubnagar District

This is to inform you that legal heirs of Smt. Suguna Bai have filed the present writ petition challenging the action of the Registering Authorities in entertaining and registering document in respect of lands bearing Sy. No.46, 97, 98, 175, 176, 177, 183, 184 and 185 situated at Eligandla Village, Marikal Mandal, Narayanpet District (Previously Mahabubnagar District), despite their being an order dated 07.12.2016 passed by the Joint Collector, Mahabubnagar in Appeal No.F1/IA-4/2007 suspending the operation of 38-E Certificate in file No.A/5006/1974. The Hon'ble High Court had granted interim stay and also ordered notices to be served upon you. The Notices were sent to you on various occasions but you are avoiding receiving the same. You are figuring as **Respondents No. 8,9,11,14,15,16,22,23,25,27, 28,31,33,38,40,41,44,45,50,57 and 58** in the above writ petition. The Hon'ble High Court vide its order dt.16.04.2024 directed paper publication to be carried out in respect of you and posted the above writ petition on **15.06.2024** for your appearance in person or through an advocate failing which the Hon'ble Court will proceed with the matter and pass appropriate orders. Hence this notice.

(This paper publication is published as per the orders of the Hon'ble High Court for State of Telangana dt. 16.04.2024).

Date: 20.05.2024
HYDERABAD

(N.PRAVEEN REDDY)
ADVOCATE

జిల్లాలో తీవ్రమైన రక్తం కొరత

ప్రభుత్వ జనరల్ దవాఖానలో రక్తదానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 23: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రక్తం కొరత తీవ్రమైంది. పాలమూరు ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రక్తనిల్వలు లేక రోగులు ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు రక్తనిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలని పలువురు కోరుతున్నారు. గండీడ్ మండలానికి చెందిన లంబాడీ సువాలి ఎ-పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో.. దాతకోసం వెతుకుతూ యువశక్తి ఫౌండేషన్ సభ్యులను సంప్రదించారు. ఈమేరకు సభ్యులు కాగితాల మధు, సిద్దాయపల్లికి చెందిన పవన్ రక్తదానం చేశారు. దీంతో వారి కుటుంబ సభ్యులు రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.2,580 ధర పలికిన ఆర్ఎన్ఆర్

- నవాబ్‌పేట మార్కెట్‌కు ఒకే రోజు 26,162 బ్యాగులు

నవాబుపేట మార్కెట్ పోటెత్తిన ధాన్యం బస్తాలు

నవాబ్‌పేట, మే19: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యా ర్డులో గురువారం ఆర్ఎన్ఆ ర్ ధా న్యం క్వింటా గరిష్ఠంగా రూ.2,580 ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. నవాబ్‌పేట మార్కెట్‌కు గురువారం రికార్డుస్థాయి లో ఆర్ఎన్ఆర్ ధాన్యం వచ్చిందని తెలిపారు. ఒకేరోజు గ్రామాల నుంచి రైతులు మార్కెట్‌కు 26, 162 బ్యా గుల ధాన్యం తీసుకువచ్చారని తెలిపా రు. అలాగే హంస దొడ్డురకం ధాన్యం గరిష్ఠంగా క్వింటా రూ. 2,055 ధర లభించినట్లు మార్కెట్ కా ర్యదర్శి తెలిపారు. సమయానికి టెండర్లువేసి ధాన్యంకొనుగోలు చేశామని చెప్పారు.

రూ. 2,449 ధర పలికిన సోన

దేవరకద్ర, మే 23 : దేవరకద్ర వ్య వసాయ మార్కెట్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పం డించిన ధాన్యం గురువారం విక్రయించేందుకు తీసుకొచ్చారు. దీంతో మా ర్కెట్‌లో 54 క్వింటాళ్ల సోన (ఆర్ఎన్ఆర్) విక్రయించేందుకు మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకురావడంతో మార్కెట్ అధికారులు టెండర్లు నిర్వహించగా వీటిలో అత్యధికంగా క్వింటాకు రూ.2,449ధర పలికింది. అతి తక్కువగా రూ.2,369 ధర వచ్చినట్లు కార్యదర్శి జయశ్రీ తెలిపారు.

ఆర్ఎన్ఆర్ @ రూ.2,519

జడ్చర్ల, మే 23: బాదేపల్లి వ్యవసా యమార్కెట్‌లో వ్యవసాయ గురువారం ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం 3,7 26 క్వింటాళ్లు రాగా అత్యధికంగా క్వింటా రూ.2,519ధర పలికింది. కనిష్ఠంగా రూ.1,929, మధ్యస్తంగా రూ.2,2 90 పలికింది. 123 క్వింటాళ్ల హంసరకం ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.1,969 ధర పలికింది. అదేవిధంగా మార్కెట్‌కు 5 క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.3,109ధర పలికింది. 775 క్వింటాళ్ల మొక్కజొన్న అమ్మకానికిరాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ. 2,301 పలికింది. మార్కెట్‌కు 7 క్వింటాళ్ల మొక్కజొన్న రాగా గరిష్ఠంగా రూ.5,517ధర పలికింది.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ధన్వాడ, మే 23 : వనపర్తి జిల్లా చిన్నంబావి మం డలం లక్ష్మీపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డిని దుండగులు హత్య చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు సునీల్‌రెడ్డి, సుధీర్‌కుమార్ రావు, నరసింహారెడ్డి, సురేందర్‌రెడ్డి, ఇర్ఫాన్, లక్ష్మిరెడ్డి, బాలరాజు, వం శీ గౌడ్, భగవంతురెడ్డి, యాదయ్యయాదవ్ గురువారం ప్రకటనలో ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదునెలల వ్యవధిలోనే వనపర్తి జిల్లాలో ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు హత్య కు గురయ్యారని పేర్కొన్నారు. హత్యారాజకీయాలను కాంగ్రెస్ నాయకులు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు రక్షణలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

వెంటనే అరెస్ట్ చేయాలి

మక్తల్ టౌన్, మే 23: హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను కఠినంగా శి క్షించాలని బీఆర్ఎస్ మక్తల్ మం డల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ వనపర్తి జిల్లా చిన్నంబావి మం డలం లక్ష్మీపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డిని కొందరు హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పోలీసులు నిందితులను పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

కళలకు జీవం పోస్తున్న బాలకేంద్రాలు

నారాయణపేట, మే 23: బాలకేంద్రాలు కళలకు జీవం పోస్తున్నాయని తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్ అన్నారు. గురువారం సాయంత్రం బాలకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పిల్లలకు గాత్రం, నృత్యం, సితార్, చిత్రలేఖనం, తబలా తదితర అంశాల్లో వారి శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాలకేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, సిబ్బంది వసంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

పాలమూరు, మే 23 : మహబూబ్‌నగర్ మన్యంకొండలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయానికి అనుసంధానమైన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గురువారం లక్ష్మీ నర్సింహస్వామి(ఓబులేష్) కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చారు. వారికి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు, పర్యవేక్షకులు నిత్యానందచారి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అడ్డా కూలీలకు ఆశ్రయం కల్పించాలి

జడ్చర్లటౌన్, మే 23: జడ్చర్ల పట్టణంలోని అడ్డా కూలీలకు ఆ శ్రయం కల్పించాలని కోరుతూ బీసీ సేన ఆ ధ్వర్యంలో గురువారం తా సీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. బాదేపల్లి చౌరస్తాలో ఉపాధి కో సం కూలీలు రోడ్ల మీద నిల్చోవటంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అడ్డా కూలీలకు ప్రత్యేక స్థలం కేటాయించి మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీసీ సేన నాయకులు నిరంజన్, నర్సింహులు, నాగరాజు, శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

జడ్చర్ల, మే 23: జడ్చర్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ప్రతినెలా పౌర్ణమిరోజున స్వామివారికి కల్యాణం నిర్వహిస్తారు.

'రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలి'

ధన్వాడ మే 23: మండలంలోని హనుమాన్‌పల్లి, చెర్లపల్లి, రామకృష్ణపల్లి, మంత్రంపల్లి గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తింయకపోవడంపై ఆయా గ్రామాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అ ధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.

విత్తనాలను జాగ్రత్తగా తీసుకోవాలి

భూత్పూర్, మే 23 : రైతులు విత్తనాలను కొనుగోళ్లు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి మురళీధర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో విత్తనాలపై రైతులకు సరైన అవగాహన లేక ఇష్టానుసారంగా కొనికలీ విత్తనాలు కొన్నతరువాత బాధపడతారని తెలిపారు. ముఖ్యంగా విత్తనాలను కొనేటప్పుడు వ్యవసాయ అధికారులు సర్టిఫైడ్ చేశారా? లేదా అని చూడాలని, గ్రామాల్లో రాత్రికి రాత్రే వచ్చిన విత్తనాలను కొనడం సరికాదని తెలిపారు.

రైతులు రసీదు తప్పనిసరి తీసుకోవాలి

కృష్ణ, మే 23: విత్తనాలు కొనేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గుర్తింపు ఉన్న దుకాణాల్లోనే కొ నుగోలు చేయాలని ఏఈవోలు మహేశ్, నునిల్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఐనాపూర్, గురుజాలలో గురువారం రైతులకు పత్తి, వరి విత్తనాలు కొనుగోలు చే స